
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 07
సెప్టెంబర్ 2024



## తల్లిదండ్రుల సూచన...
# పిల్లల దాతృత్వం

**అభినందించిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం టౌన్, సెప్టెంబరు 6, ప్రజాజ్యోతి:**

మున్నేరు వరదలు ఖమ్మం లోని అనేక ప్రాంతాల్లోని ప్రజానీకాన్ని అతలాకుతలం చేశాయి. ఈ సంఘటన పిల్లలను కలచి వేసింది. తమ తల్లిదండ్రులు తమకు దాచుకోవాలని ఇచ్చిన డబ్బులను వరద వంపు బాధితుల వారికి అందించాలని నిర్ణయించారు ఇదే విషయాన్ని తల్లిదండ్రులకు తాతలకు తెలియజేయడంతో వీరి నిర్ణయాన్ని స్వాగతించారు. వీరంతా నగరంలోని పలువురి ప్రముఖుల ఇళ్లకు చెందిన పిల్లలు కావడం గమనర్హం. .. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మనవడు మనవరాలు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారి మనవడు మనవరాలు అందరూ కలిసి వారి యొక్క వారి తల్లిదండ్రులు దాచుకోమని ఇచ్చిన డబ్బులను ఇరవై మూడు వేల రూపాయలు 23,000/- వరద బాధితుల సహాయం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు గారికి డబ్బులు అందచేయగా... తుమ్మల గారు పిల్లల అభినందించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని ఆకాంక్షించారు వారికి అభినందనలు తెలిపారు.

# కేంద్రం తరపున ఆదుకుంటాం



కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

ఖమ్మంలో పంటనష్టంపై ఏరియల్ సర్వే

రైతులతో నేరుగా మాట్లాడిన శివరాజ్ సింగ్ చౌహాన్

2 లో



## ముంపు ప్రాంతాల్లో
# పర్యటించిన విహెచ్

### బాధితులకు అండగా ఉంటామని హామీ

### నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన

మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతురావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



## కాలం చెల్లిన భవనాలు కూల్చేద్దాం




**ఖమ్మం కార్పొరేషన్, సెప్టెంబరు6, ప్రజా జ్యోతి:**

వర్షాకాలం వర్షాలు ఎక్కువగా పరుస్తున్నందున శిథిలావస్థకు చేరిన భవనాలను కూలిపోయే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యగా ఈరోజు టౌన్ ప్లానింగ్ సిబ్బంది

బి కే బజారులో -1 భవనం

రోటరీ నగర్ లో - 3 భవనాలు

ఖానాపురంలో - 1 భవనం

గొల్ల బజారు లో - 1 భవనాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది జెసిపి ల సహాయంతో కూల్చడం జరిగినది



# 100% ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం... చలసాని.

## మట్టి విగ్రహాలను పంపిణీ చేసిన ....చలసాని.

సత్తుపల్లి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి.: ప్రకృతి పట్ల బాధ్యతగా వ్యవహరించి, పర్యావరణాన్ని కాపాడే విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని మదర్ తెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటానమస్ కాలేజీ అధినేత చలసాని సాంబశివరావు అన్నారు. శుక్రవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు ఆయన వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం పర్యావరణంలో ముప్పు ఉందని, ప్రతి ఒక్కరు తన వంతుగా కొంతమేరకు కాపాడితే, రాబోయే తరానికి మంచి భవిష్యత్తును ఇచ్చిన వారం అవుతామని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఎట్టి పరిస్థితిలోనూ వాడవద్దని, ఇప్పటికే అనేక ప్రకృతి విపత్తులను ఎదుర్కొంటున్నామని, ముందు ముందు ఇంకా ఇబ్బందులు పడే అవకాశం ఉన్నదని, 100% ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు




కృషి చేసుకుందాము అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరికృష్ణ, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే చట్టరీత్యా నేరం.

## మొక్కను నరికితేరూ 5000లు జరిమానా.

## పంచాయతీ కార్యదర్శి తిలక్ కిషోర్.

కారేపల్లి,సెప్టెంబర్6,ప్రజాజ్యోతి: ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చటరీత్యా శిక్షార్హులవుతారని కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్య తిలక్ కిషోర్ అన్నారు.ఆర్ అండ్ బి పరిధిలోని మల్లి లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ కు సంబంధించిన సుమారు మూడు సంవత్సరాల వయసు గల మొక్కను అనుమతులు లేకుండా నరికివేసిన ఎనికే ఉపేందర్ కు పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం శుక్రవారం రూ 5000 రూపాయలు జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు.రసీదు ముట్టిన రెండు రోజుల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిమానా చెల్లించాలని,లేని యెడల పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు




తుందని అన్నారు.ప్రభుత్వం ఎంతో ఖర్చు వెచ్చించి పల్లెలు పచ్చదనంతో కళకళలాడాలనే ఉద్దేశంతో పల్లెలు పచ్చదనం,హరితహారం,అమ్మ పేరుతో మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలతో పల్లెలో మొక్కలు నాటుతుంటే వాటిని ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు.ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఆయా గ్రామాల అభివృద్ధిలో తోడ్పాటును అందించాలని అన్నారు.

## తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకోవాలి.



### ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి.

సత్తుపల్లి సెప్టెంబర్6 ప్రజా జ్యోతి : తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకునే విధానం గురించి అయ్యగారి పేట సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ యు. మహాలక్ష్మి గర్భిణీలు,బాలింతలకు వివరించారు. పట్టణంలోని అయ్యగారి పేట 1 అంగనవాడి కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో మహాలక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీగా గుర్తించిన రోజు నుంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సుఖ ప్రసవం అవుతారన్నారు. పుట్టబోయే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా పుడతారన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా పరిసరాలు ,అంగన్వాడి, కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రమాదేవి ,అంగన్వాడి టీచర్లు రాధ,వీర కుమారి, అరుణ, మంగతాయారు,రహమతున్నిసా తదితరులు పాల్గొన్నారు.

## శామ్,మామ్ పిల్లలకు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ వైద్య పరీక్షలు




సత్తుపల్లి. సెప్టెంబర్.06(ప్రజా జ్యోతి): అంగన్వాడీ కేంద్రాల పరిధిలో గుర్తించిన శామ్,మామ్ పిల్లలకు ఐ సి డి ఎస్ కల్లూరు ప్రాజెక్టు సిడిపిఓ నిర్మలా జ్యోతి ఆధ్వర్యంలో శుక్రవారం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నవ్య కాంత్,డాక్టర్ మౌనిక, డాక్టర్ అఖిల,వైద్య పరీక్షల నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మలా జ్యోతి మాట్లాడుతూ సెప్టెంబర్ నెల పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పోషకాహార లోపం సమస్యలు వలన ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలను సామ్, మామ్ పిల్లలుగా గుర్తిస్తామన్నారు.శ్యామ్ మామ్ పిల్లలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లచే ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను,అదనపు పోషక విలువలు కలిగిన బాలామృతం ప్లస్ ను అందిస్తామన్నారు.డాక్టర్లు ఇచ్చే సలహాలు సూచనలు పాటిస్తామ న్నారు .తీవ్ర పోషకాహార లోపం ఉన్న లోప పోషణ పిల్లలను ఎన్ ఆర్ సి కి పంపించి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తామన్నారు. కార్యక్రమంలో కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి, చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత ,పేరువంచ సెక్టార్ సూపర్వైజర్ భవాని,చిన్నకోరుకొండి సెక్టార్ సూపర్వైజర్ వెంకటమ్మ, పీహెచ్ఎన్ స్వర్ణలత,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఘనంగా ముప్వా జన్మదిన వేడుకలు.



### ఊరు వాడలా కేక్ కటింగ్ లు

సత్తుపల్లి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ముప్వా విజయ్ బాబు జన్మదిన వేడుకలను, ఊరు వాడలా శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని సదాశివుని పాలెం గ్రామంలో వినుకొండ వెంకటరామయ్య, కాల్నేని రాజేష్ ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు. అదే విధంగా తుంబూరు గ్రామంలో మొరం పూడి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో, సిద్ధారం, కాకర్లపల్లి, రింగ్ సెంటర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో, ముప్వా క్యాంపు కార్యాలయం నాని ఆధ్వర్యంలో జన్మ దిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పట్టణంలోని గుడిపాడు రోడ్డు లో గల యుపిఎస్ పాఠశాల నందు ముప్వా అనుచరులు కేక్ కటింగ్ చేసి, చిన్నారులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంచలంచలాగా ఎదుగుతూ, ఎందరికో ఆదర్శంగా ఉంటున్న మన విజయబాబు ముందు ముందు ఇంకా ఉన్నత స్థానాలు చేరుకోని ప్రజలకు మరింత చేయూతగా ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మందపాటి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ,కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) ఆళ్ల నాగబాబు, గొర్ల నర్సిరెడ్డి, శేషంనరేష్, సాయి, కోటేశ్వరరావు ఉన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ముప్వా.



సత్తుపల్లి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి.: తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ముప్వా విజయబాబు తన పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి శ్రీవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజలు, ఆయురారోగ్యాల తో, అష్టైశ్వర్యాలు సకల సిరిసంపదలతో ఉండాలని, తిరుమల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నాను. ఆయన వెంట వారి సతీమణి శ్రీవల్లి, కూతురు ఆశ్రేష,కుమారుడు ధనుష్, తిమ్మినేని కిరణ్ లు వున్నారు.

# సంత వేలం దక్కించుకున్న ఆదేర్ల స్రవంతి ఉపేందర్.



పోటా పోటీగా నడిచిన వేలం పాటలు.

కారేపల్లి,సెప్టెంబర్6,ప్రజాజ్యోతి: సింగరేణి మండల కేంద్రమైన కాేంపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతను శుక్రవారం బహిరంగ వేలం ద్వారా కారేపల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ ఆదేర్ల స్రవంతి ఉపేందర్ లు రూ. 5. 30 లక్షలకు దక్కించుకున్నారు.దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఎమ్. వీరస్వామి,ఆలయ ఈవో వివి నరసంహారావు, మేనేజర్ ఎన్. శేషయ్య ఆధ్వర్యంలోకారేపల్లి సంతలో పశువులు, మేకలు,గొర్రెలు,తాజా పానీయములు,ఇతర దుకాణాల కొనుగోలు అమ్మకందారుల వద్ద రుసుములు వసూలు చేసుకొనుటకు పొందే లైసెన్స్ హక్కులకు నిర్వహించిన వేలం పోటా పోటీగా జరిగాయి.చివరిగా ఈ వేలంను ఆదెర్ల స్రవంతి ఉపేందర్లు దక్కించుకోగా ఈరోజు నుంచి ఒక సంవత్సరం పాటు వీరి ఆధీనంలో దేవాదాయ శాఖ పర్యవేక్షణలో సంత నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో వేలం పాఠాదారులు ఏషియన్ పెయింట్స్ ప్రొప్రైటర్ పెద్దమ్మ కృష్ణ,అశోక్ బూబ్,గుడెల్లి శ్రీనివాసరావు, దేవాదాయ శాఖ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ రాందాస్, నరసిం హారావు,మూడు మోహన్,గోపాల్ రావు,సత్యం,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ




కల్లూరు సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి):పట్టణ కేంద్రంలో అంబెడ్కర్ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణేశ్ చతుర్థి సందర్భంగా మట్టి వినాయకులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు పంపిణి చేసినారు.శుక్రవారం మట్టి వినాయక విగ్రహాల పంపిణి కార్యక్రమంలో సత్యంబాబు పాల్గొని మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపుతో మట్టి గణపతి విగ్రహాల పంపిణి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి,మానవ మనుగడకు ప్రమాదకరం పొంచి ఉందని ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మోహన్ నాయక్,కె.వి.ఆర్, రాజబోయిన శీను,వీరబాబు,బైర్ల కాంతారావు,నోటి కృష్ణారెడ్డి,యాస శ్రీకాంత్,వైకుంఠ శ్రీను,పసుమర్తి శ్రీనివాసరావు,కుంచాల గురవయ్య, సుబ్బారావు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మువ్వా జన్మదిన వేడుకలు





కల్లూరు సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి): పట్టణ కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ నందు మంత్రి పొంగులేటి అనుచరుడు కాంగ్రెస్ నాయకులు ఆర్య వైశ్య జిల్లా కార్యదర్శి కాటేపల్లి కిరణ్ కుమార్,మాట్టూరి జనార్దన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.శుక్రవారం మువ్వా జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు పొంగులేటి మువ్వా అభిమానులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజలు,రైతుల మేలు కోసం నేను ఉన్నాను అనే భరోసా కలిపించే మన సున్న గొప్ప నాయకుడని అన్నారు.ప్రజా సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తని, ప్రజలకు అండగా నేనున్నానని భరోసా కల్పించే ఏకైక నాయకుడని కొనియాడారు.ఖమ్మం జిల్లాలో వరద బాధితులు పడుతున్న పరిస్థితులను అర్థం చేసుకొని ఎవరైతే వరద బాధితులు ఉన్నారో వారికి సహాయం చేయాలని సూచించడంతో కల్లూరు నుంచి మంత్రి పొంగులేటి తరపున పాలేరు నియోజకవర్గం వరద బాధితులకు లక్ష 50 వేల రూపాయల నిత్యవసర సరుకులను సుమారు రెండు వందలు కుటుంబాలకు అందించడం జరుగుతుందని తెలిపారు.అదేవిధంగా పుట్టినరోజు పురస్కరించుకొని ఐదు వందలు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన దుర్గాప్రసాద్,మాజీ ఎంపీటీసీ కొండూరి కిరణ్, షేక్ అప్రోజ్,బాలసాని లక్ష్మీనారాయణ, రామిరెడ్డి,గండ్రపు అనిల్,రాజేష్, శ్రీకాంత్,ఫణి,షిముల్లా,రవి,మత్తి గోపాల్,చోటే,సారధి,పండు,మల్లేష్ రావు, బొజ్జయ్య,రాధాకృష్ణ ముల్లంగి రమేష్ తదితరులు పాల్గున్నారు.

# రుణమాఫీ ఘనత కాంగ్రెస్ దే.




## వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.

కారేపల్లి, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దేనని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలోని వై ఎస్ ఎన్ గార్డెన్స్ లో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్ర ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు గ్రామాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఫ్రెండ్లీ ఎమ్మెల్యేనని, తనను గెలిపించిన వైరా నియోజకవర్గ ప్రజల కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, పార్టీని నమ్ముకున్న వారికి ఎల్లవేళలా వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఇటీవల మండల పరిధిలోని గంగారం తండాలో మృతి చెందిన యువ శాస్త్రవేత్త గుగులోత్ అశ్విని మృతి దేశానికి తీరనిలోటని, ఆమె తండ్రి మోతిలాల్ వరద ప్రవాహంలో మృతిచెందం దురదృష్టం అన్నారు. జరిగిన సంఘటన దురదృష్టకరం ఒక యువ శాస్త్రవేత్తను కోల్పోవడం రాష్ట్రానికి దేశానికి తీరని లోటు ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో రాష్ట్ర ముఖ్యమంత్రిని మారుమూల గ్రామమైన గంగారం తండకు తీసుకువచ్చి వారి కుటుంబ పరిస్థితి వివరించి ముఖ్యమంత్రి నుంచి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకునే విధంగా కృషి చేశామన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో మన నియోజకవర్గాన్ని జిల్లాలోని మొదటి స్థానంలో ఉండే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేసి సాధించుకుందామని అన్నారు. గంగారం తండాలో మృతి చెందిన వారి కుటుంబానికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించామని, అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయించామన్నారు. రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్దే అని, రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, ఇంకా రుణమాఫీ కాని వారి వివరాలు సేకరించాలని ఏవో బట్టు అశోక్ కుమార్కు సూచించారు. తాను వారం రోజుల పాటు మండలంలో తిరిగి, వరద బాధితులకు అన్ని విధాలుగా సహాయం అందించామన్నారు. కాంగ్రెస్లో వర్గాలు లేవని, అందరూ కలిసిమెలిసి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లాలని సూచించారు. ముందుగా ఇటీవల వరదల్లో మృతి చెందిన యువ శాస్త్రవేత్త అశ్విని, ఆమె తండ్రి మోతిలాల్ ల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయిన ఉమాశంకర్, గుగులోత్ శ్రీను నాయక్, మేదరి టోనీ, బాణోత్ దేవలా నాయక్, గమిడి నరసింహారావు, ధారావత్ వినోద్, ధారావత్ భద్రు నాయక్, గద్దం వెంకటేశ్వర్లు, కురసం సత్యనారాయణ, సింగరేణి మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఈసాల ఛాయాదేవి, ఎండి యాకూబ్ అలి, తాజుద్దీన్, చెరుకూరి వెంకటేశ్వర్లు, సాయిని తిరుపతయ్య మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# శ్రీనివాసరావు మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలి..

## ఎమ్మెల్యే మట్టా రాగమయి

తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్): సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ దంపతులను తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం శ్రీనివాసరావు, కవిత దంపతులు కలిశారు. శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీనివాసరావుది పుట్టినరోజు కావటంతో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ దంపతులు ఇరువురు ఆయనను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. సేవే పరమావధిగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# తుఫాన్ బాధితలను ఆదుకోవాలి...వై. ప్రకాష్



కారేపల్లి,సెప్టెంబర్06,ప్రజాజ్యోతి: తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని,బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సింగరేణి మండల కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్ చేశారు.వరి,పత్తి,మిర్చి కూరగాయల వివిధ రకాల పంటలు వందలాది ఎకరాలలో దెబ్బతిని కొట్టుకొని పోయి ఇండ్లు కూడా దెబ్బతిన్నాయి.ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిందనిదీనిని తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గుర్తించి పంటల సర్వే జరిపి నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మండల తాసిల్దార్ ఎస్. సంపత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్,కావేటి నాగేశ్వరరావు,శివయ్య, లక్ష్మణ్,మంగీలాల్,తదితరులు పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవా

## వినాయక చవితి ఖర్చులు తగ్గించుకొని వరద బాధితులను ఆదుకుందాం

## భూమిపుత్ర అవార్డు గ్రహీత కుదుముల వెంకటరామిరెడ్డి



ఎర్రుపాలెం, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి : వినాయక చవితి ఉత్సవాలలో భక్తులు వినాయక మండపాలలో మాధవునికి సేవ చేస్తూనే వరద బాధితులకు మానవ సేవా సహాయార్థం కొంత ధనం వస్తువులు స్వీకరించి బాధ్యత కుటుంబాలకు సహాయం చేయాలని ప్రకృతి వ్యవసాయ రైతు శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఖమ్మం జిల్లా రైతు సేవా కోఆర్డినేటర్, భూమిపుత్ర అవార్డు గ్రహీత కుదుముల వెంకటరామిరెడ్డి ప్రజలను కోరుతున్నారు. వినాయక చవితి సందర్భంగా గ్రామాలు, పట్టణాలలో వందలాది వినాయక మండపాలు ప్రతిష్టించి జరుపుకునే నవరాత్రులలో విద్యుత్ దీపాలంకరణ , డీజే లాంటి ఖర్చులు తగ్గించుకొని వరద బాధితుల సహాయార్థం ఆర్థిక సహాయం చేయవలసినదిగా ఆయన కోరుతున్నారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులు, అలాగే ఖమ్మం మున్నేరు లోతట్టు ప్రాంతాలలో వేలాది మంది ప్రజలు ఇల్లు నీట మునిగి కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని వారిని ఆదుకునేందుకు ప్రజలందరూ వినాయక మండపాలలో ఖర్చులు తగ్గించుకొని వరద బాధితులను ఆదుకోవాల్సిందిగా వెంకట రామిరెడ్డి ముక్తకంఠంతో ప్రజలను కోరుతున్నారు. దేవుని కార్యక్రమానికి ఎంత ఖర్చు పెట్టినా భక్తుడు అంటారు, కానీ ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తే దేవుడు అంటారు. అలాగే ప్రకృతిని కాపాడుకుంటే ఎలాంటి ఉపద్రవాలు జరగవు. ప్రకృతిలో ఏది జరిగిన అది మానవుని తప్పిదమే అవుతుంది. అయితే ప్రజలందరూ వినాయక చవితి ఉత్సవాలలో ఫాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు స్వస్తి చెప్పి, మట్టి వినాయకుడి విగ్రహాలను వాడి ప్రకృతిని కాపాడదాం అన్నారు. వరద బాధితుల సహాయార్థం ఆ నగదును జిల్లా కలెక్టర్ కు, ముఖ్యమంత్రి సహాయ నిధికి, ఖమ్మంలోని శ్రీ సత్య సాయి ప్రేమామృత ధార సేవా ట్రస్ట్ వారికి పంపినట్లయితే వారు ధనమును వరద బాధితుల సహాయార్థం ఖర్చు చేయటానికి ఉపయోగపడుతుంది అన్నారు. దీనిని ప్రతి ఒక్కరు గుర్తించి స్వామి వారికి సేవ చేస్తూనే మానవుని సేవ నిమిత్తం కొంత ధనం ఖర్చు చేయాల్సిందిగా ఆయన కోరుతున్నారు. ప్రతి ఒక్కరు మానవసేవే- మాధవ సేవగా భావించి ఈ విపత్కర పరిస్థితి నుంచి పంట నష్టపోయిన రైతులను, ఇల్లు కోల్పోయిన వరదబాధితులను ఆదుకోవలసినదిగా కోరుతున్నారు.

# యువ శాస్త్రవేత్తను కోల్పోవడం దురదృష్టకరం.



## మల్కాజ్గిరి ఎంపీ ఈటల.

కారేపల్లి,సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచే యువ శాస్త్రవేత్తను కోల్పోవడం బాధాకరమని,ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకుంటున్నట్లు భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని గంగారం తండాకు చేరుకున్న రాజేందర్ ఆకేరు వాగు వరద ఉధృతిలో మృతి చెందిన అశ్విని,మోతిలాల్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి,ఘన నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి,ఓదార్చారు.భాజపా ప్రభుత్వం తమ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్,హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు,మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వీవీ రావు,భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు,సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ కమిషన్ మెంబర్ తురక నరసింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారు వెంకన్న,మండల అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సరుకులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి



## అందరికీ అండగా ఉంటామని అభయం

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి: ఇటీవల ఆకేరు వాగు ఉప్పొంగి ఖమ్మ%శీ% రూరల్ మండలం కస్నాతండా ప్రజలు తీవ్రంగా నష్టపోగా.. ఖమ్మం ఎంపీ రామసహా యం రఘురా%శీ%రెడ్డి శుక్రవారం నిత్యావసర సరు కుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, ఉల్లిగడ్డలు, ప ప్పు, ఉప్పు, కారం, వంట నూనె, టీ పొడి, పేస్టు, బ్ర ష్, జెట్ కాయిల్స్, దుప్పట్లతో కూడిన సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురా%శీ% రెడ్డి మాట్లాడుతూ.. అనుకోని వరద విపత్తుతో ప్రజ లు చాలా ఇబ్బంది పడ్డారని.. వారందరికీ ప్రభుత్వ అండగా ఉంటుందని అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. వ్యక్తిగతంగా తాను కూడా.. సహాయ, సహకారాలు అందిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు బానోతు పాపా నాయక్, యువజన నేత బానోతు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత హెచ్ఎం నామ.



కారేపల్లి, సెప్టెంబర్ 6,ప్రజాజ్యోతి: ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు పాఠశాల పరి సరాల అభివృద్ధికి చేసిన కృషి ఫలితంగా ఐటీడీఏ భద్రాచలం లో గురువారం సింగరేణి మండల పరిధిలోని శాంతినగర్ పాఠశాలలో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు నామ నాయక్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేశారు. ప్రస్తుతం నామ నాయక్ చన్నంగలగడ్డ ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం గా పనిచేస్తున్నారు, శాంతినగర్ పాఠశాలలో పనిచేసిన సమయంలో పదవ తరగతి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించే క్రమంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించిన ఫలితంగా నూరు శాతం ఫలితాలు అందించగలిగారు. అవార్డ్ అందుకున్న సందర్భంగా పాఠశాల సిబ్బంది మండల అధికారులు ప్రజలు అభినందనలు వ్యక్తం చేశారు.

## కందుకూరి కుటుంబాన్ని పరామర్శించిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు.



బోనకల్,సెప్టెంబరు06,ప్రజాజ్యోతి:మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధుడు, ప్రముఖ కళాకారుడు కందుకూరి గంగరాజు చారి (90) అనారోగ్యంతో మృతి చెందారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘ జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి,మండల అధ్యక్షుడు రావట్ల వెంకటాచారి,జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి,మండల కార్యదర్శి విసిగ్నాచారి, చారి,మండల నాయకులు తాటికొండ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసిన వారికే పరిహారం ఇవ్వండి

**పరిహారాన్ని రూ.25వేలకు పెంచండి**

**రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు**



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 5, ప్రజా జ్యోతి : భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని సాగు చేసిన వారికే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మంజిల్లా సహా రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో కౌలు రైతులే ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. కౌలు రైతులకు ఇస్తే నష్ట పరిహారానికి సార్థకత చేకూరుతుందన్నారు. పెరిగిన పెట్టుబడులను దృష్టిలో ఉంచుకుని పరిహారాన్ని రూ. 25వేలకు పెంచాలని హేమంతరావు డిమాండ్ చేశారు. పత్తి, వరి తదితర పంటలకు ఇప్పటికే ఎకరాకు రూ.40వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. పెట్టుబడి ఆధారంగా పరిహారాన్ని అందజేయాలని ఆయన కోరారు. నష్టపోయిన రైతులను ఎంపిక చేసే విషయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని గ్రామస్థాయిలో బాధిత రైతుల జాబితాను వెల్లడించాలని హేమంతరావు కోరారు.

# ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన పై వాహనాల రాకపోకలు నిలిపివేత







**బారీ వాహనాలు కరుణగిరి మున్నేరు వంతెన పై నుండి రాకపోకలు కొనసాగించాలి....ట్రాఫిక్ ఇన్స్పెక్టర్**

ఖమ్మం క్రైమ్, సెప్టెంబర్ 5, ప్రజాజ్యోతి: ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన మరమ్మత్తులు నేపథ్యంలో వాహనాల రాకపోకలు నిలిపివేసినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. ఇటీవల కురిసిన బారీ వర్షం / వరద ప్రవాహంతో ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ మున్నేరు వంతెన స్పాన్ బేరింగ్ పై నుంచి పక్కకు జరిగిందని, మరమ్మత్తుల నిమిత్తం వంతెన ఇరువైపులా గోడ నిర్మాణం చేపట్టి ఆర్ %% బి అధికారులు వాహనాల రాకపోకలను నిలిపివేయాలని అధికారుల సూచనల మేరకు నగంలో ట్రాఫిక్ మళ్లించినట్లు తెలిపారు. అదేవిధంగా నగరంలోని కాల్వోడ్డు మున్నేరు వంతెనపై బారీ వాహనాలకు అనుమతి లేదని, బారీ వాహనాలు మొత్తం కూడా రాపర్తి నగర్ ,కరుణగిరి వంతెన పై నుండి రాకపోకలు కొనసాగించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ మళ్ళింపుకు ప్రజలు సహకారించాలని విజ్ఞప్తి చేశారు.

# వెంకటేశ్వర నగర్ కాలని నందు నిత్యవసర సరుకులు పంపిణీ





ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: స్థానిక 48 వ డివిజన్ లోని సమ్మక్క సారక్క ఆర్చి లోపల. 50 కుటుంబాలకు నిత్యవసర వస్తువుల సరుకులు చెద్దర్లు, చీరలు పంపిణీ చేయడం జరిగింది. 55 వ %ద%డిజన్కార్పొటర్ మొతారపు (శ్రావణి సుధకర్, డివిజన్ కార్పొరేటర్ తోట రామారావు మాట్లాడుతూ ఇలా వరదలు రావడం చాలా బాధాకరంగా ఉందని ఖమ్మం నగరంలో ఇలాంటిది జరగలేదని అందువలన ప్రభుత్వం వెంటనే వీళ్ళకి ఎక్కువ సహాయం చేయాలని ఈ సందర్భంగా వాళ్లు కోరారు ఈ కార్యక్రమంలో మిత్రబృందం నిర్మల, కవితా, జ్యోతి, అలక్ష్మి, పరిచ జయ, సుహాసిని, దేవకి, శిలజ, కళ్యాణి , నవీద్ ప్రసాద్. పాల్గోన్నారు.

## మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మీ కిరణ్ ఆర్థిక సహాయం



బోనకల్, సెప్టెంబర్06 ,ప్రజా జ్యోతి:మండల పరిధిలోని చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన పేరబత్తిని సంజీవరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. పేదరికంలో ఉన్న అతని కుటుంబ సభ్యులకు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓదార్పునిస్తూ కమిటీ అభ్యర్థన మేరకు మాజీ ఎంపీటీసీ చంద్ర శ్రీలక్ష్మి కిరణ్ యొక్క ఆర్థిక సహకారంతో 5000 వేల రూపాయలను శుక్రవారం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గత్తం బాలరాజు,గౌరవ సలహాదారుడు చంద్ర వెంకట్రావు,కార్యదర్శి బూసి శివాజీ,కోశాధికారి మరసకట్ల సంజీవరావు,సహాయ కార్యదర్శులు బుద్ధ భూపాల్,ఖమ్మం పాటి యోహన్,సభ్యులు కోటపర్తి సతీష్,సోమ శాంతయ్య,తెలగపల్లి వీరయ్య,సంగేపు సీతారాములు,దిరపురపు సత్యనారాయణ,లింగాల అంజి, ఎస్సీ సెల్ సభ్యులు ముళ్ళపాటి అబ్రహం, తోట మాల రవి, కొల్లి వెంకటేశం, గుజ్జు సురేష్, సోమ కిషోర్,కొల్లి ఆనందం,మడుపల్లి జయమ్మ లబ్ధిదారులు,ఖమ్మంపాటి యోహాను,దయాకర్ , కమలాకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## వరద బాధితులకు జిల్లా అటవీ అధికారి వితరణ



ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: వరద ముంపు బాధితులకు సహాయార్థం తన ఒక నెల వేతనాన్ని జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అందజేశారు. ఒక నెల వేతనానికి సంబంధించి చెక్కును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి శుక్రవారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో జిల్లా అటవీ అధికారి అందజేశారు. వరద బాధితులకు జిల్లా అటవీ అధికారి అందిస్తున్న సహాయానికి కలెక్టర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ వున్నారు.

# ఋషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెద్దతండ ఆర్టీసీ కాలనీలో వైద్య శిబిరం






### మున్నేరు వరద బాధిత ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఋషి ఫౌండేషన్ అధినేత, సీనియర్ వైద్య నిపుణులు డా.ఎవి గిరిసింహారావు

ఖమ్మం, సెప్టెంబరు 6, ప్రజా జ్యోతి: మున్నేరు వరదలతో వచ్చిన నష్టం కంటే ఆ తర్వాత ప్రబలే విష జ్వరాలు, కాలానుగుణ వ్యాధులు మరింత ప్రమాదకరమని ఋషి ఫౌండేషన్ అధినేత, సీనియర్ మెడికల్ ఆఫీసర్ సీనియర్ డయాబెటాలజిస్ట్ ఫ్యామిలీ ఫిజిషియన్ డాక్టర్ ఎవి.గిరిసింహారావు (గిరీష్)అన్నారు. వైద్యుల సలహా మేరకు, పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేసుకోవాలని, అవసరమైన చికిత్స తీసుకొని, సకాలంలో మందులు వాడాలని ఆయన సూచించారు. "మున్నేరు మిగిల్చిన కన్నీరుతో తడిచిన ఖమ్మం కు కొంతైనా తుడవడం మన విద్యుక్త ధర్మం" అనే నినాదంతో ఋషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం శివారు జలగం నగర్,ఆర్టీసీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం ఉదయం డాక్టర్ గిరీష్ ఆధ్వర్యంలో వైద్య, మెడికల్ రిప్ సిబ్బంది బిపి,షుగర్ ఇతర వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులు,ద్రావకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఆర్టీసీ కాలనీ, పెద్ద తండ, హనుమాన్ గుడి,సాయి నగర్,జలగం నగర్ తదితర ప్రాంతాలకు చెందిన వెయ్యి మంది ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గిరిసింహారావు మాట్లాడుతూ వరదలు తగ్గిన తర్వాత, వైరస్, బాక్టీరియా, దోమలు పెరిగి వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు ప్రజలే ప్రమాదం ఉందని అందువలన వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రభుత్వ సహాయం కోరుతూ,మన కర్తవ్యం కూడా పాటించాలని కోరారు. చేతులను కడుక్కుంటూ ఉండాలని,మాస్కులని ధరించాలని,గోరవువెచ్చని నీరు త్రాగాలని,నిలువ ఉన్న ఆహారాన్ని తీసుకోవద్దని ప్రముఖ సీనియర్ వైద్య నిపుణులు డా.ఎ.వి.గిరిసింహారావు సూచించారు.వరద బాధిత అర్టీసీ కుటుంబాలను, మెడికల్ రిప్రజెంటేటివ్ కుటుంబాలను ఆయన పరామర్శించారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు తోచినట్టు "మేము సైతం" అంటూ సహాయం చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. 'ఋషి' ఫౌండేషన్ ఆధ్యర్యంలో జరిగిన ఈ వైద్య శిబిరం కార్యమంలో ఆర్టీసీ ఖమ్మం డిపో క్లర్క్(ఆదాయం) తోటకూర శ్రీనివాసరావు విశ్రాంత ఉద్యోగులు మరియు ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు,ఆర్టీసీ రిటైర్డ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ఆకుతోట శ్రీనివాసరావు(ఎవస్ రావు),బొలికొండ వెంకన్న,కంట్రోలర్ గుండు మాధవరావు,స్టార్ శ్రీను,ఫార్మా కంపెనీ ప్రతినిధులు మీనాజ్, మోహన్, పూర్ణా, కృపాకర్, సోమనాథ్ తదితరులు పర్యవేక్షించారు.

## ఖమ్మం వరద బాధితులకు బోనకల్ భక్త బృందం చేయూత



బోనకల్,సెప్టెంబర్06, ప్రజాజ్యోతి:ఇటీవల తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాల వలన ఖమ్మంలోని మున్నేరు పొంగి చుట్టుప్రక్కల నివాస ప్రాంతాలు నీటిలో మునిగిపోయి అక్కడ నివసిస్తున్న ప్రజల ఇళ్లలోకి నీరు చేరి ఇంటిలోని వస్తువులన్నీ కొట్టుకుపోయి నిరాశ్రయులైనారు.వీరికి అండగా బోనకల్ శ్రీ షిరిడి సాయిబాబా భక్త బృందం,భజన బృందం ఆధ్వర్యంలో శుక్రవారం వరద బాధితులకు 300 మందికి అన్నం ప్యాకెట్లు,మినరల్ వాటర్ 50 మందికి దుప్పట్లు, కండువలు అందజేశారు.ఈ సహాయ కార్యక్రమంలో వేమా లలిత, తెల్లాకుల రజిని, గెల్లా సుభాషిని, మండలి లక్ష్మి, కలవల కస్తూరి, మోర్ల మంగమ్మ, రంగా అనురాధ,అజ్జంపూడి నాగమణి, వెచ్చ శ్రీదేవి, గాలి స్వప్న, పొన్న%శీ% ఉమా, నరెడ్ల తిరుపతమ్మ, మోర్ల సుజాత, రైల్వే నిరోషా, కట్టంగూరి పద్మ, నేరడ శిరీష, చింతల పద్మ, పాసంగులపాటి ప్రియా, కనగాల లీలా కుమారి,పోటు వెంకటేశ్వర్లు,ఉప్పర శ్రీను, మోర్ల శ్రీను,కళ్యాణపు సుధాకర్ తదితరులు ముంపు వరద బాధితులకు సహాయం అందజేసిన వారిలో ఉన్నారు.

## వరదకు గురైన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక చేయూత.

ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నయాబజార్ నందు చదువుతున్న విద్యార్థులు మున్నేరు పరివాహ ప్రాంతంలో నివసిస్తూ ఉండడం వల్ల ఇటీవల వచ్చిన వరదలకు సర్వం కోల్పోవడం జరిగింది ఈ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా మరియు పాఠశాల సిబ్బంది పిల్లలకు వారి కుటుంబాలకు దుప్పట్లు బట్టలు నిత్యవసరాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మోహన్ , రామారావు, టి.శివన్నారాయణ, అలవాల నాగేశ్వరరావు, రాఘవయ్య , డాన్ బాస్కో, రామకృష్ణ, సీతారామారావు, ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు, విద్యార్థులకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని వారికి కావలసిన పుస్తకాలు, స్కూల్ బ్యాగులను కూడా అందిస్తామని రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరావు తెలియజేశారు.

## వరద బాధితులను అక్కున చేర్చుకున్న లయన్స్ క్లబ్

### 50 వేల రూ. విలువ గల బియ్యం నిత్యవసరాల పంపిణీ

### ధైర్యంగా ఉండండి మీకు మేము అండగా ఉన్నాం

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొలికొండ




ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: ఉగ్ర రూపం దాల్చిన మున్నేరు వరదలో ముంపులో ఖమ్మం నగరం అతలాకుతల మైంది. నగరంలోని మున్నేరు నదీ ప్రవాహక ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు వారి నివాసాలు పూర్తిగా మునిగిపోయాయి దాంతో వారు కట్టు బట్టలతో నిస్సహాయులయ్యారు. ఈ హృదయవిదారక సంఘటనకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం తీవ్రంగా స్పందించి ప్రతిరోజు నగరంలోని ఏదో ఒకచోట వరద బాధితులను ఆదుకుంటూ వారికి అండగా నిలిచారు. మేమున్నాం మీరు ధైర్యంగా ఉండండి అంటూ లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ బొలికొండ శ్రీనివాసరావు, గెల్లా శ్రీరామ్ లు వరద బాధితులకు ధైర్యం చెబుతూ బియ్యం, బట్టలు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్నారు శుక్రవారం నగరం పరిధిలోని తుమ్మల గడ్డ ప్రాంత వరద బాధితులకు దాదాపు 50 వేల రూపాయల విలువగల బియ్యం నిత్యావసర వస్తువులు దాదాపు 50 కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, గోవిందరావు, గోవర్ధన్, దుర్గా నాగేశ్వరరావు, కృష్ణారెడ్డి, జనార్ధన్ ఏటికూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత కుటుంబాలకు అన్నదానం చేయడం సంతోషకరం..



### బీఆర్ఎస్ నాయకులు బద్దం కోటిరెడ్డి..

తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్): అకాల వర్షాలు వల్ల నిరాశ్రయులైన కుటుంబాలకు తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బద్దం నిర్మల, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దం కోటిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మున్నేరు నది పొంగటం వల్ల ఆ ప్రాంతంలోని ప్రజలు వరదలు దాటికి తీవ్రంగా నష్టపోయారు. దీంతో కట్టుబట్టలతో మిగిలిన పేద కుటుంబాలకు ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఖమ్మంలోని ముత్యాలమ్మ గుడి ఏరియా బజార్లో వరద బాధితులకు ఆయన పులిహెూర, అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సుమారు 600 కుటుంబాలకు పైగా అన్నదానం, పాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా భావించి ఆ కుటుంబాలకు చేయూతనందించినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అకాల వర్షాల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కుటుంబాలను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## స్టార్ హెల్త్" చేయూత

### వంద మంది వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: ఖమ్మం నగ రం నడిబొడ్డున మున్నేరు ప్రకోపానికి చెల్లాచెదురైన బా ధిత కుటుంబాలకు "స్టార్ హెల్త్" ఇన్సూరెన్స్ కంపెనీ బాసటగా నిలిచింది. ఊహి ంచని రీతిలో విరుచుకుపడిన భయానక వరదలకు సర్వం కోల్పో యిన వంద కుటుంబాలకు "స్టార్ హెల్త్" నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది. ఖమ్మం శివారులో ఉన్న మున్నేరు బాధిత ప్రాం తమైన అగ్రహారం కాలనీలో వంద కుటుంబాలకు శుక్రవారం "స్టార్ హెల్త్" సిబ్బంది నిత్యావసరాలను అందజేశారు. మున్నేరు ప్రతా పానికి కట్టు బట్టలతో బయటికి వచ్చిన వంద కుటుంబాలను ఆదు కోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని సంస్థ సిబ్బంది ఈ సందర్భంగా ఆనందం వెలిబుచ్చారు. "స్టార్ హెల్త్" రీజినల్ హెడ్ కేబీబీ శ్రీనివా స్, జోనల్ మేనేజర్ సురేష్, ఏరియా మేనేజర్ సాంబశివరావు, మా ర్కెటింగ్ మేనేజర్లు శ్రీరామనేని రామారావు, పి. సంజయ్ కుమార్, ఆర్ శేఖర్, బి లింగరాజు, పి మల్లిఖార్జున్, ఎన్ రాజీవ్, ఉపేంద్ర, మణికంఠ, జి రాంపండు, కె రమేష్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఏజె ంట్ల సహాయ సహకారాలతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే వాడాలి



ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 06, ప్రజా జ్యోతి : గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలనే పూజించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. కలెక్టరేట్ నందు శుక్రవారం మట్టి గణపతి విగ్రహాలను పూజించాలనే పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం ఖమ్మం నగర కార్పోరేషన్ కార్యాలయం నందు సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీడ్ గణేష్ విగ్రహాలను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పీవోపీ విగ్రహాలతో పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2వేల మట్టి గణపతులను అందించనున్నట్లు చెప్పారు. మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి, చెరువులను కాపాడుకోవాలని కోరారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహలతో చెరువులు కలుషితమవుతాయన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సహాయ శిక్షణ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య, జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్ విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాలను పరిశీలించిన సురేష్ బాబు






ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: ముంపు బాధితులకు సహాయ చర్యలను రాష్ట్ర ఎస్బిఎం డైరెక్టర్ సురేష్ బాబు శుక్రవారం రెండో రోజు పరిశీలించారు. ఎస్బిఎం డైరెక్టర్ ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, రాజీవ్ గృహకల్ప కాలని, శ్రీరామ్ నగర్, సాయిప్రభాత్ నగర్, టెంపుల్ సిటీ, జలగం నగర్, పెద్దతాండ, కేబీఆర్ నగర్, ఆర్టీసీ కాలని, బీబీఎం స్కూల్, పోలేపల్లి, సాయిభారతి నగర్ లలో పర్యటించారు. బాధితుల ఇంటింటికి తిరిగి నష్ట వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందిన సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు. బియ్యం, నిత్యావసర వస్తువులు, ఇతరత్రా సహాయం అందినది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# వరద బాధితులకు చేయూత నివ్వండి

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: ముంపు బాధితులకు ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం గూగుల్ మీట్ ద్వారా జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీవోలు, ఏపీఎం లతో ముంపు బాధితుల సహాయ, పునరావాస చర్యలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి నుండి గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటారని, ఈ ఉత్సవాల సందర్భంగా నా ఖమ్మం కోసం నేను పేరున ఒక కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నా ఖమ్మం కోసం నేను క్రింద ప్రతి గణేష్ మండపం వద్ద ఒక బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి బాక్స్ లో ప్రజలు ముంపు బాధితుల సహాయార్థం దుస్తులు, చెప్పులు, ఏ సామాగ్రి అయిన ఉపయోగపడే విధంగా ఉన్నది అందజేయాలని ఆయన తెలిపారు. దీనితో కేవలం వితరణ అనే కాకుండా, విపత్తుతో సహాయం కోసం ఉన్న మన ప్రజలకు మనం అండగా ఉన్నాం.. మీ వెంట ఉన్నాం.. మీ కోసం ఉన్నాం అనే భావన వస్తుందని వారిలో మనస్థైర్యం పెంపొందుతుందని అన్నారు. ఇందుకై ఒక బ్యానర్/ఫ్లెక్సీ డిజైన్ చేసి ప్రతి మండపంలో ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. సహాయ, పునరావాస చర్యలు ముమ్మరంగా జరుగుతున్నట్లు, 99 శాతానికి పైగా ముంపు ప్రాంతాలు సాధారణ స్థితికి వచ్చినట్లు, ఇదే స్ఫూర్తితో మిగిలిన ఒక శాతం ప్రాంత ప్రజలకు సేవలందించాలని, ఇందుకై అధికారులు వచ్చే సెలవు దినాన విధులు నిర్వర్తించి, క్షేత్ర స్థాయిలో ఉండాలని కలెక్టర్ తెలిపారు. సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా అందిస్తున్న రిలీఫ్ సామాగ్రి చిట్టచివరి లబ్దిదారునికి అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంపిణీ కేంద్రాలు, అధికారులను ప్రణాళికాబద్ధంగా అర్హులైన ప్రతిఒక్కరికి సహాయక సామాగ్రి అందేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా అమరాగాని వెంకన్న గౌడ్



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాగుల సిద్దిరాములు గౌడ్, రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వరావు గౌడ్, తోడుపునూరి దానయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వీరమళ్ళ ఊర్మిళ గౌడ్ మరికంటి వెంకట్ గౌడ్, భైరి అనిల్ గౌడ్ లేతోపాటు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు . తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన అమరాగాని వెంకన్న గౌడ్ (పోలీస్ వెంకన్న) గారు గత 40 సంవత్సరాలనుండి గౌడ కులస్తుల, గీత కార్మికుల హక్కుల కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న వెంకన్న గౌడ్ సేవలను గుర్తించి వారి సేవలు గౌడ సామాజిక వర్గానికి అవసరమని భావించి %ు+ూ జీూజ% రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించి శాలువాలు పూల మాలలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది . సన్మాన అనంతరం అమరాగాని వెంకన్న గౌడ్ గారు మాట్లాడుతూ నామీద నమ్మకంతో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు . నావంతుగా గౌడ కుల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా గౌడ సంఘాలకు అతీతంగా పని చేసి గౌడ కులస్తులను ఐక్యం చేసి గౌడ కులస్తులకు కుల ధమాషా ప్రకారం ఆర్థిక రాజకీయ సామజిక అన్ని రంగాలలో వాట కోసం కృషి చేస్తాను అన్నారు . బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకులు రాంబాబు గారు వెంకన్న గారిని అభినందించి బహుజన రాజ్యం కోసం పాటుపడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో పెళ్లూరి విజయ్ కుమార్, డక్కలి సంఘం నాయకులు కర్నే రామారావు తదిరులు పాల్గొన్నారు .

## వరద బాధితులకు గ్రానైట్ అసోసియేషన్ 10 లక్షల అందజేత



ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి: వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి సమక్షంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మరియు ఖమ్మం కమిషనర్ అభిషేక్ అగస్త్య మున్నేరు వరద బాదితుల సహాయక చర్యల కోసం ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ వారు 10లక్షల చెక్కును విరాళంగా అందజేశారు.రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరావు , సాధు రమేష్ రెడ్డి, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పలపాటి వెంకటరమణ , నల్ల శ్రీనివాస్ రెడ్డి , దొడ్డ రాకేష్,నున్న నాగేశ్వరరావు రియాజ్,వాసు తదితరులు పాల్గొన్నారు..

## నారపోగు ప్రసాద్ కు బియ్యం వితరణ..




తల్లాడ, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో నారపోగు ప్రసాద్ కు శనివారం బియ్యం వితరణ చేశారు. ప్రసాద్ కాలుకు గాయం కావడంతో పిడిజి తీగల మోహన్ రావు జన్మదినోత్సవం సందర్భంగా వీటిని అందించారు. ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, శీలం వెంకటరెడ్డి, పొట్టేటి అంకిరెడ్డి పాల్గొన్నారు.

# చిన్న మనసుతో వరద బాధితులకు పెద్ద విరాళం.



### పాకెట్ మనీ తాసిల్దార్ కి అందించిన చెవుల పవన్.

చింతకాని. సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి: చిన్న మనసుతో ఖమ్మం మున్నేటిలో సర్వం కోల్పోయిన వరద బాధితులకు పెద్ద విరాళం అందజేసే మండల తాసిల్దార్ తో శభాష్ అనిపించుకున్నాడు చెవుల పవన్ అనే విద్యార్థి నేరద గ్రామ కాంగ్రెస్ నాయకులు చెవుల తిరుపతిరావు కుమారుడు చెవుల పవన్ ప్రతి రోజు తన తండ్రి స్కూల్ కి వెళ్లేటప్పుడు ఇచ్చే పాకెట్ మనీ డబ్బులు దాచి పెట్టి రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బులు 6050 రూపాయలు తాసిల్దార్ కూరపాటి అనంతరాజుకు అందజేశారు దీంతో ఇంత చిన్న వయసులో ఇంత పెద్ద మనసు కలిగిన ఈ విద్యార్థి కి ముఖ్యంగా మండల ప్రజలందరూ అభినందనలు తెలపాలన్నారు పెద్దలకే రాని ఆలోచన ఇంత చిన్న పిల్లోడికి రావడం గర్వించదగిన విషయమని తాసిల్దార్ కొనియాడారు ఇలాంటి విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని మండలంలో విద్యార్థులందరూ మంచి పరిజ్ఞానంతో చదువులో ముందుకు రావాలని తెలిపారు అనంతరం విద్యార్థికి సెకండ్ ఇచ్చి ఈలాంటి గొప్ప మనసు ఉన్న విద్యార్థికి చదువుల్లో దేవుడు దీవెనలు ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వీరభద్రు నాయక్ పెరిక నందు ఆర్ ఐ పగడాల ఉషారాణి సీనియర్ అసిస్టెంట్ పి స్వరూప ధరణి ఆపరేటర్ షేక్ షారుక్ ఖాన్ తదితరులు విద్యార్థిని అభినందించారు

# రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వితరణ





ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి:రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం %ఉ% ఖమ్మం సెంట్రల్ వారి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం నిత్యావసర సరుకుల పంపిణీ ఖమ్మం నగరం చుట్టుపక్కల వరద ప్రభావిత ప్రాంతాలైన రామన్నపేట , ధంసలాపురం మున్నగు ప్రాంతాల్లో రోటరీ క్లబ్ ఆఫ్ ఖమం , రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం – సెంట్రల్ మరియు ఇన్నర్ వీల్ సభ్యులు సంయుక్తంగా 2500 మందికి నిత్యావసర వస్తువుల కిట్లను ఉచితంగా పంపిణీ చేశారు . ఒక్కో కిట్లో 5 కిలోల బియ్యం , 2 కిలోల రవ్వ , వంట నూనె , చక్కెర , ఉప్పు , పప్పు , ఉల్లిపాయలు , బంగాళదుంపలు , సబ్బులు మొదలైన నిత్యావసర సరుకులు రూ. 1,000/– రూపాయల విలువకలిగి ఉన్నాయి . నిత్యావసర వస్తువుల పాకెట్స్ వరద బాధితులకు పంపిణీ చేయడంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 లోని వివిధ రోటరీ క్లబ్ల ఆర్థిక సహాయ సహకారములతో మరియు స్థానిక స్వచ్ఛంద సంస్థల కార్యకర్తల సేవలను ఉపయోగించుకున్నారు . ఈ కార్యక్రమంలో రోటరీ జిల్లా గవర్నర్ ఆర్టిఎన్ (%=అ%) కె. శరత్ చౌదరి , డిస్ట్రిక్ గవర్నర్ ఎలెక్ట్ ఆర్టిఎన్ (%=అ%) డా. రాంప్రసాద్ , పోస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవ్ , స్థానిక క్లబ్ల అధ్యక్షులు ఎన్.రవీంద్రనాథ్ , జి.రాంబాబు , క్లబ్ కార్యదర్శులు హరి శ్రీనివాస్ , ఎస్.ప్రవీణ్ , సీనియర్ రోటేరియన్లు డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు , అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు , కె. కొండల్ రావు , పసుమర్తి రంగారావు , కాళ్ల పాపారావు , ఐ.రామకృష్ణ , కోటేరు వెంకటరెడ్డి , బొడ్డు సుధాకర్ మొదలైన రోటరీ ఇన్నర్ వీల్ అధ్యక్షులు స్వర్ణలత , పీడీసీ శరీదేవి , సభ్యులు విజేత , కమల , ప్రమీల , జానాబాయి , కవిత తదితరులు స్థానిక అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

# మున్నేరు వరద బాధితులకు అండగా ఉండాలి.




చింతకాని సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి : సెప్టెంమున్నేరు వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని ఖమ్మం డిఇ టెక్నికల్ నంబూరి రామారావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బొప్పారం, ధంసలాపురం కాలనీ గ్రామాలకు చెందిన వరద బాధితులకు ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నేరు వరద కారణంగా నష్టపోయిన బాధితులను అన్ని విధాల ఆదుకొని చేయూతను అందించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆపద సమయంలో ప్రతి ఒక్కరు మానవత్వాన్ని చాటుకొని నిరాశ్రయులైన వారిని తమ వంతు సాయం అందజేయాలని సూచించారు. విద్యుత్ పునరుద్ధరణ పనిలో నిమగ్నమైన ఉండి కూడా వరద బాధితుల సహాయార్థం ఆహారాన్ని అందజేసిన డి ఈ కార్యాలయ సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ భవాని, జేఏవో కృపాకర్ రావు, సిబ్బంది హరిత , భవిత, ప్రీతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలి

### వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి....

### వి.యం బంజర ఎస్ఐ : కే. వెంకటేష్




పెనుబల్లి, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి): వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పెనుబల్లి మండలం లోని ప్రజలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండగలు జరుపుకోవాలని వి.యం బంజర ఎస్ఐ కే. వెంకటేష్ తెలిపారు. మండపాలను ఏర్పాటు చేసుకొని గణేష్ విగ్రహాలను ప్రతిష్టాపించాలనుకునే ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ కు వచ్చి అనుమతి తీసుకోవాలని సూచించారు. గణేష్ విగ్రహం ఈ నిబంధనను తప్పనిసరిగా పాటించాలని లౌడ్ స్పీకర్లు మాత్రమే వాడాలి రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల వరకు వీటిని వినియోగించకూడదు. కరెంటు కనెక్షన్ల కోసం విద్యుత్ అధికారులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మండపాలు రోడ్ బ్లాక్ చేయకుండా టూ వీలర్ వెహికల్స్ వెళ్లే విధంగా వేసుకోవాలి. పూర్తిగా డీజే కు అనుమతి లేదు. అకాల వర్షాల కారణంగా మండపాలను బాగుగా ఏర్పాటు చేసుకోవాలి. వినాయక చవితి నవరాత్రులు పూర్తి అయ్యేవరకు మండపాల సభ్యులే బాధ్యత తీసుకోవాలి. వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. తొమ్మిది రోజులు ప్రశాంతమైన వాతావరణం లో పండగను జరుపుకోవాలని ఈ నియమ నిబంధనలను ఎవరు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

# ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ జన్మదిన వేడుకలు



పెనుబల్లి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల పరిధిలో సొసైటీ కార్యాలయం నందు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మువ్వా విజయబాబు అభిమానులు భారీగా సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల, రైతుల శ్రేయస్కరం కోసం పాటుపడే గొప్ప నాయకులు మువ్వా విజయబాబు అని, మన జిల్లాకు మన జిల్లా వాసులే మంత్రులుగా చైర్మన్ గా ఉన్నందుకు ఎంతో గర్వకారణం అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు కీసర శ్రీనివాస్ రెడ్డి, వంగా దామోదర్ రావు, పిల్లి నవజీవన్ తదితరులు పాల్గున్నారు.

# మున్నేరు వరద బాధిత కుటుంబాలకు సిపిఎం ఆధ్వర్యంలో దుస్తులు, నిత్యావసరాల సరుకులు పంపిణీ





వైరా, సెప్టెంబర్ 06 ( ప్రజా జ్యోతి ) : శని ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాల మున్నేరు వరద బాధిత కుటుంబాలకు సిపిఎం పిలుపు మేరకు వైరా బోడేపూడి భవన్ కు అనేక మంది తమకు తోచిన విధంగా వస్తు రూపం లో అందజేయడం జరిగింది. శుక్రవారం సిపిఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కార్యదర్శి వర్గ సభ్యులు, మచ్చా మణి,బొంతు సమత కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు, మాడపాటి సుజాత,యనమద్ది రామకృష్ణ , వివేక్, రాజేష్ బృందం ఖమ్మం లో బాధితులకు అందజేయడం జరిగింది, వస్తు రూపం లో సహకరించిన ప్రతిఒక్కరికీ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి

### పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు

బోనకల్,సెప్టెంబర్06, ప్రజా జ్యోతి: రిటైర్డ్ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బోనకల్లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ ఇంతవరకు చేతికి అందకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం వరద బాధితులకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులంతా ఒకరోజు వేతనాన్ని విరాళాలుగా ఇచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించి బదిలీలు ప్రమోషన్లను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్తును అందించే విధంగా ఉత్తరములు ఇవ్వడం శుభపరిణామంగా పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కొరకు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా నిధుల కేటాయింపు పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు స్కావెంజర్ల నియామకం కోసం ఉత్తర్వులు ఇవ్వటం తమ స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించడంపై ప్రభుత్వం



దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వెబ్ ఆప్షన్ల బదిలీలలో సాంకేతిక కారణాల వల్ల కొంతమంది ఉపాధ్యాయులకు నష్టం జరిగిందని, వారికి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ .రవికుమార్, జిల్లా , మండల నాయకులు కొమ్ము శ్రీనివాసరావు ,కొనకంచి రామ్మోహన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం తరఫున ఆదుకుంటాం

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజా జ్యోతి:

తాను కూడా రైతునేనని, వారి కష్టాలు తెలుసని, బాధితులందరికీ మోడీ సర్కార్ అండగా ఉంటుందని కేంద్రం వ్యవ సాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ఖమ్మం జిల్లాలో వరదలతో దెబ్బతిన్న పంటలను ఇవాళ ఆయన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. అనంతరం పాలేరు నవోదయ పాఠశాలలో ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి, విపత్తు వల్ల జరిగిన నష్టంపై శివరాజ్ నేరుగా రైతులను అడిగి తెలుసుకున్నారు. వరదల కారణంగా పంటలు బాగా దెబ్బతిన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నష్టాన్ని తెలుసుకునేందుకు పీఎం తనను పంపించారని తెలిపారు.

**గత సర్కారు నిధులను మళ్లించింది..**

తాము రాజకీయాలు చేయడానికి రాలేదని, రైతుల కోసం వచ్చామని శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. పంట నష్టపో యిన రైతులు ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని హామీ ఇచ్చా రు. నష్టం ఎంత జరిగిందో పరిశీలించా మని, అధికారులతో కూడా



అంచనాలు తెప్పించుకుని న్యాయం ఎలా చేయాలో ఆలోచన చేసి ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు విపత్తు నేపథ్యంలో ఎలా ఉప యోగపడుతాయో చూస్తామన్నారు. గత ప్రభుత్తం విపత్తు నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు. ఫసల్ బీమా సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను సైతం రాష్ట్రంలో అమలు చేయలేద న్నారు. ఈసారి అలా జరగకుండా చూస్తామని శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

## వరదల్లో నష్టపోయిన బాధితులకు సహాయం అందించాలి



పెనుబల్లి, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి) : ఖమ్మం జిల్లాలో ఆకస్మిక వరద వలన నష్టపోయిన ఖమ్మం జిల్లా వరద ముంపు బాధితులు రైతులను ఆదుకోవాలని పెనుబల్లి మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు ఆధ్వర్యంలో డొనేషన్లు కలెక్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విట్టల్ రావు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు రైతులు సాగుచేసిన పంటలు పూర్తిగా కొట్టుకుని పోయి తీవ్రంగా నష్టపోయారని అనేక మంది ఇల్లు వరదలకు కొట్టుకుపోయాయని తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారిని ఆదుకోవాలని, మానవతా దృక్పథంతో తోచిన సహాయాన్ని అందించి బాధితులను ఆదుకోవడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, ప్రజా సంఘాల నాయకులు తడికమళ్ళ చిరంజీవి, హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిద్దే స్వామి మరియు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు వైరా గాంధీ చౌక్ మహిళలు చేయూత



వైరా, సెప్టెంబర్ 06 ( ప్రజా జ్యోతి ): వైరా మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ చౌక్ కు చెందిన పలువురు మహిళలు ఖమ్మం వరద బాధితుల సహాయార్థం బియ్యం, ఆయిల్ ప్యాకెట్లు, బట్టలు, నిత్యావసర సరుకులను మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజితకు వరద బాధితులకు పంపిణీ చేయడానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ వరదలు ఖమ్మం లోతట్టు ప్రాంతాన్ని ముంచేయడంతో ఎంతోమంది ప్రజలు గూడు చెదిరి తీవ్ర ఇబ్బందులు పడుతూ కుటుంబ సభ్యులతో పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారని, ఆపద సమయంలో సాటి మనుషులను ఆదుకునేందుకు దాతలు మరింత ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, ఝాన్సీ, రాధికా, రాణి, పార్వతి, అనురాధ, శ్రీదేవి, లక్ష్మి, ధన, మధులత, వాణి, అరుణ, సుధా, మల్లేశ్వరి, సుజాత, జయశ్రీ, కస్తూరి, నిర్మల, అనుష, విజయలక్ష్మి, దివ్య, జ్ఞానవి తదితరులు పాల్గొన్నారు.

## వైరా మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యే గ్రామాలకు ముఖ్య గమనిక



వైరా, సెప్టెంబర్ 06 ( ప్రజా జ్యోతి ): వైరా మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా అయ్యే గ్రామాలకు ముఖ్య గమనిక గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి వైరా రిజర్వాయర్ కి వరద నీరు రావడం వలన వరద నీరు రంగు మారడంతో ఈ నీరు నిత్య అవసరాలకు మాత్రమే వాడుకోగలరు అత్యవసర పరిస్థితుల్లో తాగవలెను అంటే వేడి చేసి చల్లార్చి త్రాగ గలరు అని మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఏ ఈ చిరంజీవి తెలియజేసారు. కావున వైరా బోడపుడి సుజల స్రవంతి పథకం కింద ఉన్న వైరా మండలము మరియు వైరా మున్సిపాలిటీ, తల్లాడ, కొనేజర్ల మండలంలో గల గ్రామస్తులకు మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ వారు తెలియజేయడం జరిగినది.

## ఘనంగా మాజీ జడ్పిటిసి కొండా జన్మదిన వేడుకలు

బోనకల్,సెప్టెంబర్06, ప్రజా జ్యోతి:మండల కేంద్రంలో స్థానిక హరిజన కాలనీవాసులు,గిరిజన కాలనీవాసులు మరియు బీసీ సామాజ వర్గానికి చెందిన యువకులందరూ బోనకల్ మండల మాజీ జడ్పిటిసి కొండ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మాజీ జెడ్పిటిసి బానోతు కొండ అనునిత్యం ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ నిరుపేద కుటుంబాలకు సహకరిస్తూ.. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుంటాడని, గతంలో కూడా కరోనా సమయంలో గ్రామంలో కరోనా వైరస్ సోకిన ప్రతి ఒక్కరికి వైద్య సేవలతో పాటు వారికి కరోనా వైరస్ తగ్గే వరకు భోజన సదుపాయాలు అందించిన ఘనత మాజీ జడ్పిటిసి కొండకే దక్కిందని, ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. పేదల పక్షాన అనునిత్యం నిలబడే బానోతు కొండ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో ... బోనకల్ గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జగిత్యాల సిడిపిఓ మమత**

**జగిత్యాల :** సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా గర్భవతులు, బాలింతలు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జగిత్యాల సిడిపిఓ మమత అన్నారు. పోషణ మాసం సందర్భంగా శుక్రవారం పలు అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహార ప్రదర్శన, ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ హెల్త్ సెంటర్, గణేష్ నగర్ అంగన్వాడీ కేంద్రాలలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో పోషకాహార ప్రదర్శన ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,తల్లులు, పిల్లలు తీసుకోవాల్సిన ఆహారాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, బాలామృతము ప్లస్, కోడిగుడ్ల ప్రాముఖ్యతను వివరించారు. రోజువారి ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు,పాలు, పండ్లు, బాలమృతం, బాలామృతం ప్లస్సు, ఉడికించిన గుడ్డు తప్పనిసరిగా అందరూ తీసుకోవాలని కోరారు. పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు. పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.కాచి చల్లార్చిన నీరు త్రాగాలని తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో స్కీమ్స్, ఆడపిల్లలు, మహిళల రక్షణ,సఖి 181 గూర్చి, మహిళ సాధికారిక సిబ్బంది

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్







### బాధితులకు అండగా ఉంటామని హామీ
### నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 6, ప్రజాజ్యోతి: మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి హనుమంతురావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజక వర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుకుపోయిన యాకుబ్ సైదాభి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సంధర్భంగా వి హనుమంతు రావ్ మాట్లాడుతూ.... అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాలలో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయాయనని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది అని అన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంతా వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మం కు బయల్దేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు సెరవేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య మంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్ష లు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాలలో పర్యటించి బాధితుల కష్టాలను చేశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ అధైర్య పడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు, ఖమ్మం, మధిర మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయుల్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విధాల అండగా ఉంటుంది అని అన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిస్తులను తెలుసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని 600 కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి హ్యూహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజక వర్గంలో పెద్దతండ, నాయుడు పేట, సారథి నగర్, బొక్కల గడ్డ, మోతే నగర్, ప్రకాష్ నగర్, ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు భాదితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాష్ట్ర మైనారిటీ నాయకులు B H రబ్బాని,జిల్లా INTUC ,సేవాదళ్, మైనారిటీ అద్యక్షులు కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంటెముక్కల నాగేశ్వరరావు, జిల్లా INTUC నాయకులు గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ అద్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, మతిన్,మహమూద్, ముక్రమ్, వాసీం, నూకారపు వేంకటేశ్వర్లు, పాషా, ఖైజర్, జ్యోష్ణ,%% శ్రీశైలం, వీరయ్య గౌడ్, రజి, బడేమియా తదితర నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

**సిద్ధిపేట :** మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి జిల్లా ప్రజలకు సూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాల యల సముదాయంలోని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం రామచంద్ర పురం వారి ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల వితరణ కార్యక్రమంలొ భాగంగా ముందుగా కలెక్టర్ చాంబర్ లో మట్టి గణపతి ప్రతీమను కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ డైరెక్టర్ గౌతమి జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. వినాయక చవితి సందర్భంగా మట్టితో చేసిన గణపతి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని జిల్లా ప్రజలందరికీ తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్టిస్తే తద్వారా చెరువులు, నీటి వనరులు కలుషితం కావని పర్యావరణాన్ని కాపాడాలని పకృతి సిద్ధమైన సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలి. జిల్లాలో సుమారుగా 2500 మట్టి గణపతి విగ్రహాలు ఉచితంగా

## జిట్టా మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటు

**పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం**

**హైదరాబాద్ :** జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతాపం తెలిపారు. ఆయన మరణవార్త్రగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించి, కేసీఆర్ వెంటనడిచిన వ్యక్తుల్లో జిట్టా ఒకరని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సొంత ఆస్తులను కూడా లెక్క చేయకుండా ఉద్యమ నిర్మాణానికి తన వంతు కృషి చేశారని చెప్పారు. జిట్టా లాంటి నాయకుడిని కోల్పోవడం బీఆర్ఎస్‌కు తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేరాలన్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. సాయంత్రం 4 గంటలకు పట్టణ శివార్లలోని మగ్గంపల్లి రోడ్డులో ఉన్న తమ ఫామ్‌హౌస్‌లో అంతక్రియలు